క్లుప్తంగా

చిన్నారుల హోలీ సందడి



మొవ్వ: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం హోలీ పండుగ వేడుకలను చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. రంగులు, గులాములు రాసుకుంటూ రంగునీళ్లు చల్లుకుంటూ ఉత్సాహంగా వయస్సు తారతమ్యాలు లేకుండా గడిపారు. పండగకు సెలవు కలిసి రావటంతో చిన్నారులకు ఆటవిడుపు లభించింది. హోలీ సందడితో గ్రామాల్లోని వీధులు రంగుల మయంగా మారాయి.

ఘనంగా చెన్నకేశవ స్వామి కల్యాణం



పామర్రు(పమిడిముక్కల): పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలోని శ్రీభూ సమేత చెన్నకేశవ స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, యేనుగ మస్తాన్‌రావుల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు కల్యాణ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక రాము దంపతులు పూజలు చేశారు. ఆలయ అర్చకులు రామాచార్యులు, ఆర్‌ఎల్‌ఆర్ ప్రసాద్ కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. అనంతరం సుమారు 2 వేల మంది భక్తులకు అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

రేణుకా పరమేశ్వరునికి అన్నాభిషేకం



పామర్రు: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలోని శ్రీ రేణుకా పరమేశ్వరస్వామివారికి ఘనంగా అన్నాభిషేక కార్యక్రమం నిర్వహించారు. తొలుత స్వామికి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని ఏకాదశ రుద్రాభిషేకాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. తదుపరి సహస్ర నామాలతో విశేషంగా పూజల అనంతరం అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు కోటి పాండురంగారావు, అధ్యక్షుడు వరదా అప్పారావు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

కూచిపూడి దేవాలయ అభివృద్ధికి విరాళం



కూచిపూడి(మొవ్వ): స్థానిక శ్రీ గంగా బాలా త్రిపుర సుందరీ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు విరాళం అందించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూచిపూడి నాట్య కళాకారుల ద్వారా సేకరించిన నగదు రూ.3,58,997లను సేవ్ కూచిపూడి డైరెక్టర్ పెదప్రోలు భావన పాలక మండలి సభ్యులకు అందజేశారు. కూచిపూడి గ్రామంలో జరుగుతున్న నాట్య ఉత్సవాలకు వచ్చిన ఆమె నాట్యాచారిణి మంజు భార్గవి చేతుల మీదగా చెక్కుని అందజేశారు. నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రాధేశ్యామ, డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, కావూరి పూర్ణ చంద్రశర్మ, జ్యోస్యుల మోహనరావు, చింతా రవి బాల కృష్ణలతో పాటు పలువురు నాట్యాచార్యులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మోపిదేవి: మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశానికి 2023–24 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదలైందని మోపిదేవి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె. వీర రవి తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. ప్రవేశం కావలసినవారు ఈనెల 5 నుంచి ఏప్రిల్ 4వ తేదీ మధ్య ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు మీకు దగ్గరలోని మహాత్మా జ్యోతిబా పూలే సంక్షేమ గురుకుల విద్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఘనంగా వార్షికోత్సవం

మోపిదేవి మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ వీర రవి పాల్గొన్నారు

మహిళాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఘనంగా మహిళా దినోత్సవం
- పలువురు మహిళలకు సత్కారం



కైకలూరులో ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరకుమారిని సత్కరిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ పుష్పలత

కైకలూరు: జాతీయ మహిళా దినోత్సవాన్ని పలువురు బుధవారం ఘనంగా నిర్వహించారు. కైకలూరు మార్కెట్ యార్డ్‌లో చైర్‌పర్సన్ దండే పుష్పలత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీమణి వీరకుమారిని సన్మానించారు. వీరితో పాటు ఎంపీటీసీ సభ్యురాలు బోడిచర్ల స్వాతి, పంచాయతీ 13వ వార్డు సభ్యురాలు గుడిపాటి విజయ శేషు, సమయం అనితను సత్కరించారు. కైకలూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి మహిళా పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న తోట మరియమ్మ, గార్లపాటి నాంచారమ్మలకు నూతన వస్త్రాలు అందించి సన్మానించారు. జేఏ పీవీ శ్యామలరావు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: ముఖ్యమంత్రి జగనన్న మహిళలకు అన్ని రంగాల్లో అగ్రతాంబూలం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. బొమ్మినంపాడులో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలానికి చెందిన ఐదుగురు వైఎస్సార్ సీపీ మహిళా నేతలను బుధవారం సత్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి అరుణకుమారి, పార్టీ మహిళా విభాగం మండల శాఖ అధ్యక్షురాలు గుగ్గర్ల శ్రావణిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో నేతలు మోట్రు ఏసుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, కోమటి విష్ణువర్ధన్, యర్రా శ్రీరాములు పాల్గొన్నారు.

పామర్రు: మహిళల సర్వతోముఖాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో మహిళా దినోత్సవం బుధవారం నిర్వహించారు. తొలుత దివంగతనేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి అనంతరం కేక్‌ను కట్ చేశారు. అనంతరం వివిధ హోదాలలో ఉన్న మహిళలను ఘనంగా సన్మానించారు. గ్రామసర్పంచ్ కేతావతుకస్తూరి, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ పీ రత్నకుమారి, లను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏ శ్రీనివాసరావు, ఎంపీటీసీటీ శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, కందుల నరసింహారావు పాల్గొన్నారు.

మానవత ఆధ్వర్యంలో..

స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఎల్‌సత్యవతి, ఎస్‌బీఐ మేనేజర్ పి.ఉషా మాధురి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పాలంకి మనీషా, సామాజిక సేవా కర్త అంబటి రాజ్యలక్ష్మి, పామర్రు పోస్టు ఉమెన్ పి.త్రినేత్రి, జమీగొల్వేపల్లి గ్రామంలోని ఉత్తమ మహిళా రైతు కొల్లి శేషుమణిలను శాలువాలతో ఘనంగాసత్కరించారు. పామర్రు మానవత డైరెక్టర్ బీవీఅప్పారావు, పీఎంఎస్ ప్రసాద్, దాసరి వెంకటరత్నం, బొమ్మారెడ్డి కోటిరెడ్డి,అరిగెల బాలుడులు పాల్గొన్నారు.

ఘంటసాల కళాపీఠం ఆధ్వర్యంలో..

ఘంటసాల కళాపీఠం అధ్యక్ష ఉపాధ్యక్షులు కాటూరి వెంకట మురళీకృష్ణ, కోటి పాండురంగారావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఏపీ ట్రాన్స్ కో అధికారి ఓరుగంటి మీనామహాలక్ష్మి, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, మైత్రి ఫౌండేషన్ అధినేత కోనా వెంకటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ వెన్నా వాణిశ్రీ, వృద్ధుల అన్నదాత సందోలు కమల, భవిరి మల్లీశ్వరీ, కోడేబోయిన పద్మజ, పాగోలు వీర సౌజన్య, నిమ్మగడ్డ వరలక్ష్మి, తోట జ్యోతిలను ఘనంగా సన్మానించారు. కళాపీఠం సభ్యులు పాల్గొన్నారు.

మండవల్లి: మానవజాతి మనుగడకు మహిళాశక్తి కీలకమని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్లు ఎల్ఎస్ భాస్కరరావు, టి అప్పారావు అన్నారు. ఇండియన్ బ్యాంక్‌లో కేక్ కట్ చేసి ఇండియన్ బ్యాంక్ మేనేజర్, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్లు, గన్నవరం మాజీ సర్పంచ్ జి.తమ్మిస్వామి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏబీఎం పద్మకుమారిని ఐక్య వేదిక సభ్యులు సన్మానించారు. ఫీల్డ్ ఆఫీసర్ టి రాజేష్, క్యాషియర్లు మంగయ్య, ఏ రవి, బ్యాంకుమిత్రాలు జాస్మిన్, ఝాన్సి, మహాలక్ష్మి, కస్టమర్లు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించటం అభినందనీయమని తోట్లవల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. పలువురు మహిళలను, ఆటల విజేతలను ఘనంగా సన్మానించారు. ఏపీఎం కృష్ణంరాజు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దువ్వూరి హిమకుమారి, సీసీలు నాగమల్లీశ్వరి, నాంచారమ్మ, చిట్టెమ్మ, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గుడివాడటౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం పట్టణంలోని పలు స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లు, పార్టీలు నిర్వహించారు. స్థానిక తారక రామా వాకర్స్‌క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. ఇందిరాదేవిని ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ మహ్మద్ అలీ, కార్యదర్శి బలరామ్, కోశాధికారి డి.సురేష్, సభ్యులు దండమూడి సీతారామస్వామి, చిన్నం గంగాధరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో కేటీఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ దండమూడి జయలక్ష్మిని ఘనంగా సత్కరించారు. అధ్యక్షుడు మెరుగుమాల బ్రహ్మయ్య, డి. శ్యామ్‌బాబు, కె.రామారావు, సీహెచ్.వెంకట మోహనరావు పాల్గొన్నారు. వాసవీక్లబ్ వనితా విదర్భపురి ఆధ్వర్యంలో బిళ్లపాడు గ్రామానికి చెందిన ఓ మహిళకు గ్రైండర్‌ను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు తిరివీధి వెంకట సుబ్బారావు, విదర్భపురి జిల్లా అధ్యక్షురాలు సుధారాణి పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ స్టేట్ చైర్ పర్సన్ తుమ్మల రత్న, ప్రభుత్వ హోమియో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఆర్ లక్ష్మి, డాక్టర్ మరీదు అనూష తదితరులను సత్కరించారు. ఫౌండర్ ప్రెసిడెంట్ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు అర్జా ప్రసాదు, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా రామకృష్ణ, బొగ్గారపు తిరుపతయ్య, బొప్పన కుటుంబరావు పాల్గొన్నారు.

15 నుంచి డ్వాక్రా మహిళలకు ఉచిత వైద్యం

పామర్రు: స్థానిక సాయి నగర్‌లోని తమ్మా వినోద్ రెడ్డిస్ శృతి వైద్యశాలలో ఈనెల 15వ తేదీ నుంచి డ్వాక్రా సంఘాలలోని మహిళలకు హెల్త్ కార్డులు ఇచ్చి ఉచితంగా వైద్యసేవలను అందజేస్తామని వైద్యశాల మేనేజింగ్‌డైరెక్టర్ డాక్టర్ కేఎస్ఎల్ శృతి పేర్కొన్నారు. స్థానిక వైద్యశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా వైద్యులకు సన్మానం నిర్వహించారు. శృతి మాట్లాడుతూ గర్భిణులకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కాన్పులు చేస్తున్నట్లు శృతి తెలిపారు. వైద్యశాలలోని వైద్యురాలు చెరుకూరి శ్రీవల్లీ లావణ్య, బి.అనిత, వై.కీర్తి, కె.జయలలిత, వైద్యశాలలోని మహిళా ఉద్యోగులను కూడా శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అందరూ కలిసి కేక్‌ను కట్ చేశారు. కె.శేఖర్ పాల్గొన్నారు.

మహిళాక్లబ్ ప్రెసిడెంట్‌గా వలివేటి లక్ష్మి

పెదపూడి(మొవ్వ): మొవ్వ మండలం వాసవీ క్లబ్ కూచిపూడిలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వనిత కూచిపూడి మహిళా క్లబ్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. పెదపూడి–కూచిపూడి వర్తక సంఘం కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తాతా రజిని కుమారి క్లబ్‌ను ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షురాలిగా వలివేటి లక్ష్మి, సెక్రటరీగా కటకం వీర వెంకట అనురాధ, ట్రెజరర్‌గా వెంట్రప్రగడ సీతా మహాలక్ష్మీ కుమారి, మరో 30 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జోనల్ చైర్మన్ కంచర్ల హరి గోపాల్ అధ్యక్షత వహించగా డైరెక్టర్లు కొనకళ్ల సత్య కృష్ణ ప్రసాద్, డిస్ట్రిక్ట్ గవర్నర్ మాజేటి రామచంద్రరావు, ఆలపాటి ప్రభాకరరావు, డీవీ సత్యనారాయణ, గణేష్, వీ నాగేశ్వరరావు, జీ వెంకటరత్నం, ఏచూరి ఉమాశంకర్ తదితరులు పాల్గొని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ టి అనూషాను ఘనంగా సత్కరించారు.



బొమ్మినంపాడులో మహిళా నేతను సత్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



పామర్రులో మహిళలను సన్మానిస్తున్న మానవత సభ్యులు



ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరాదేవిని సత్కరిస్తున్న తారకరామా క్లబ్ సభ్యులు



కేక్ కట్‌చేస్తున్న మహిళా వైద్యులు



పామర్రులో కైలే జ్ఞానమణి, తదితర మహిళలను సత్కరిస్తున్న నాయకులు



ప్రమాణ స్వీకారం చేస్తున్న అధ్యక్షకార్యదర్శులు

వైభవంగా రథోత్సవం

ముదినేపల్లి రూరల్ : మండలంలోని సింగరాయపాలెం శ్రీలక్ష్మీనృశింహస్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రథపై ఉంచి అర్చకుల ఆధ్వర్యంలో చైర్మన్ మీగడ నెలబాలుడు, ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు.

నేడు అన్నసమారాధన

ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయం వద్ద గురువారం ఉదయం నుంచి అన్నసమారాధన నిర్వహిస్తామని ఆలయ చైర్మన్, ఈవో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరారావు(డీఎన్నార్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు.

వాటర్ ప్లాంట్ నిలిపివేయాలని వినతి

కూచిపూడి(మొవ్వ): కూచిపూడి బార్లపూడి రోడ్డులో అనాధికార వాటర్ ప్లాంట్‌ను నిలిపివేయాలని గ్రామానికి చెందిన బెల్లంకొండ వెంకటేశ్వరరావు జిల్లా పంచాయతీ అధికారికి, మొవ్వ తహసీల్దార్, మొవ్వ ఈవోపీఆర్‌డీలకు బుధవారం వినతి పత్రం అందజేశారు. గత నెల 20న స్పందన కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేయగా సమస్య పరిష్కారం అయినట్లు అధికారులు తెలిపారని వెంకటేశ్వరరావు ఆరోపించారు. దీనిపై కూచిపూడి గ్రామ పంచాయతీ అధికారులను వివరణ కోరగా అనుమతులు ఇవ్వలేదని, ఇప్పటికే వాటర్ ప్లాంటు నిర్వాహకులకు నోటీసులు ఇచ్చామన్నారు.

నేడు జయమంగళ నామినేషన్

కైకలూరు: ఇటీవల టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ తాడేపల్లిలో ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ గురువారం దాఖలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం ఆటపాకలో తన కార్యాలయానికి వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, తప్పక హాజరు కావాలని కోరారు. సీఎం క్యాంపు కార్యాలయం వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కొల్లేరులంక గ్రామాల నుంచి భారీగా నాయకులు, కొల్లేరు పెద్దలు తరలిరానున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

తోట్లవల్లూరు: ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని రైతు సాధికార సంస్థ ప్రాజెక్టు రిసోర్స్‌పర్సన్ వందవాసు అచ్చిమాంబ సూచించారు. స్థానిక కమ్యూనిటీ మేనేజ్ ప్రకృతి వ్యవసాయంపై బుధవారం ఆమె రైతులకు అవగాహన కల్పించారు. వేసవిలో 32 రకాల విత్తనాలను మాగాణిలో వేయటం ద్వారా కూరగాయలు, పశువుల మేత లభిస్తాయని అచ్చిమాంబ చెప్పారు. మిగిలిన పైరును కలియదున్ని నాటు వేసినట్లయితే వరిపైరు ఏపుగా ఎదుగుతుందన్నారు. ఐసీఆర్‌పీలు ఫాతిమున్నీసా, కల్యాణి, నాగమణి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి విశేష కృషి

- ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు
- బొమ్మినంపాడులో గడప గడపకు మన ప్రభుత్వం



బొమ్మినంపాడులో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని బొమ్మినంపాడులో రెండో రోజైన బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామస్తులతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేసి అమలు తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తవుతున్నాయన్నారు. తాగునీరు, రోడ్ల నిర్మాణం, విద్యుత్ సరఫరా వంటి పనులు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్ సాయంతో పెద్దఎత్తున నిధులు రాబడుతూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి అరుణకుమారి వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, వైఎస్సార్ సీపీ నేతలు బొర్రా శేషుబాబు, కోమటి విష్ణువర్ధన్, శీలం రామకృష్ణ, పేరే రామకృష్ణ, యర్రా శ్రీరాములు, కరేటి గోవిందరాజులు, పాము రవికుమార్, బుగ్గర్ల శ్రావణి, కోటే ప్రవీణ్, అల్లాభక్షు, బేతపూడి వెంకటరమణ, పాలంకి వెంకటసత్యనారాయణ, దాసరి చిరంజీవి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో...

కైకలూరు: మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) బుధవారం పాల్గొన్నారు. కైకలూరులో నిర్మాణం జరుగుతున్న తాహసీల్దార్ కార్యాలయానికి గుమ్మాలు నిర్మించే సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. సర్పంచ్ దానం నవరత్న కుమారి, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, పట్టణ సీఐ ఎంవీఎస్. నాగరాజు, తహసీల్దారు మురళీకృష్ణ, ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు. ఆచవరంలో నిర్మించనున్న రామాలయానికి భూమి పూజ చేశారు. బూరుబోయిన మోహన్ రావు, బుర్ల పోతురాజు, గురజాల వేణు, ఎకృష్ణ, బూరుబోయిన శ్రీనివాసరావు, మాడపాటి చింతయ్య హాజరయ్యారు.

ఎన్నికల అధికారిని అడ్డుకున్న గ్రామస్తులు

పాల ఉత్పత్తిదారులందరినీ సభ్యులుగా చేర్చాలని డిమాండ్



ఎన్నికల అధికారిని అడ్డుకున్న పాల ఉత్పత్తి దారులు

జమీగొల్వేపల్లి(పామర్రు): పాల ఉత్పత్తిదారులు అందరికీ ఓటు హక్కు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కొందరు ఎన్నికల అధికారిని అడ్డుకున్నారు. ఈ సంఘటన మండల పరిధి జమీగొల్వేపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. వివరాలు..గ్రామంలోని పాల సేకరణ కేంద్రం కార్యవర్గ సభ్యుల పదవీ కాలం జనవరి నెలతో పూర్తయింది. ఈనేపథ్యంలో నామినేషన్‌లు స్వీకరించేందుకు ఎన్నికల అధికారిగా మచిలీపట్నం నుంచి ఎండీఎస్ జాన్సన్ నియమితులయ్యారు. గ్రామంలో పాల కేంద్రానికి జాన్సన్ చేరుకోగానే కొందరు పాలఉత్పత్తిదారులు అడ్డుకున్నారు. పాలు పోసే వారిని కేంద్రంలో సభ్యులుగా నమోదు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు ఏవిధమైన సభ్యత్వ నమోదులు చేసుకోలేదని, దీని వలన తమకు చాలా నష్టమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హత ఉన్న వారందరినీ సంఘ సభ్యులుగా చేర్చుకున్న తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని తేల్చి చెప్పారు. దీంతో ఎన్నికల అధికారి వెళ్లి పోయారు. వైఎస్సార్ సీపీ నాయకులు వల్లభనేని బుల్లిబాబు, కొల్లిగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లూర్థుమాత మహోత్సవాలు



వెన్ననపూడిలో లూర్థుమాత కొండ



లూర్థుమాత స్వరూపం

గుడివాడటౌన్: వందేళ్ల పైబడి సువార్తసేవ జరుగుతున్న వెన్ననపూడి లూర్థుమాత మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ లూర్థుమాత మహోత్సవాలకు ఓ గుర్తింపు ఉంది. 1887లో రోమన్ కేథలిక్ మిషనరీ ఫాదర్ ప్రసల్లి ఈ గ్రామానికి విచ్చేశారు. పేదలకు వైద్యసేవలతో పాటు విద్య అందించాలనే సంకల్పంతో ఇక్కడ సేవలను ప్రారంభించారు. ఓ పాఠశాలను ఏర్పాటు చేశారు. 1932లో దీనికి ప్రభుత్వ గుర్తింపును తెచ్చి విద్యను ప్రారంభించారు. దీంతో పాటు సువార్తసేవలను అందించడానికి ఓ చిన్న మందిరాన్ని నిర్మించారు. వారి సేవలు కొనసాగుతుండగా 1968లో అప్పటి ఫాదర్ జోసఫ్ కల్లా పరంజిత్ ఇక్కడ ఒక కొండను నిర్మించి దానిలో లూర్థుమాత విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశారు. అప్పటికే లూర్థుమాత ఉత్సవాలు ప్రతిఏట నిర్వహిస్తున్నప్పటికీ కొండ ఏర్పాటు చేశాక ఈ ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఈ గ్రామంలో జన్మించి విద్యనభ్యసించి దేశంలోని పలు ప్రాంతాల్లో స్థిరపడిన భక్తులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన క్రైస్తవ భక్తులు ఈనెల 9, 10, 11 తేదీల్లో జరిగే ఈ మహోత్సవాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులకు అసౌకర్యం కలుగకుండా పాలకమండలి సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) మూడు రోజులు జరిగే ఈ ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 11వ తేదీ జరిగే మహోత్సవాల్లో విజయవాడ మేత్రాసనం పీఠాధిపతులు తెలగతోటి జోసఫ్ రాజారావు ప్రసంగిస్తారని, విచారణ గురువు ఫాదర్ కూచిపూడి ప్రశాంత్ తెలిపారు.

స్టేడియం క్రీడాకారులకు పతకాల పంట



వెయిట్ లిఫ్టింగ్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులు

గుడివాడటౌన్: తమ క్రీడాకారులు ఏ పోటీలకు వెళ్లినా బంగారు పతకాలు సాధించడం గొప్ప విషయమని ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి పాలేటి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి), పర్వతనేని ఆనంద్ అన్నారు. స్టేడియం కార్యాలయంలో వివిధ పోటీల్లో విజయాలు సాధించిన క్రీడాకారులను బుధవారం సత్కరించారు. ఈనెల 5వ తేదీ ఎన్టీఆర్ జిల్లా జగయ్యపేట అబ్దుల్‌కలాం ఇండోర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తమ క్రీడాకారులు 4 బంగారు పతకాలు, వెండి పతకం సాధించారన్నారు. 47 కిలోల విభాగంలో ఎస్.వీరనాగఅను 187 కిలోల బరువును ఎత్తి బంగారు పతకం, 52 కిలోల విభాగంలో కె.జోత్స్న వెండి పతకం, 63 కిలోల విభాగంలో పి.గోపిక, 67 కిలోల విభాగంలో వి.స్ఫూర్తి, 84 కిలోల విభాగంలో జి.సుభాషిణి బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు.

కరాటే పోటీల్లో..

కృష్ణా జిల్లా వేమవరం గ్రామంలో గతనెల 19న జరిగిన ఆల్‌ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు 2023లో తమ క్రీడాకారులు 13 మంది పాల్గొని 9 మంది వివిధ కేటగిరిలలో మెడల్స్ సాధించారన్నారు. జిమ్ కోచ్ మార్నెళ్ల వెంకటేశ్వరరావు, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ జె ఉషాకుమారి, కరాటే కోచ్ సీహెచ్ శ్రీనివాసరావు, మేనేజర్ ఎం.సత్యన్నారాయణ పాల్గొన్నారు.